APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 200 గురువారం మార్చి 07- 2024 పేజీలు 4. వేల :4 /




విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


# మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం

**- సీఎం జగన్-వర్షాభావం, తుపాను వల్ల నష్టపోయిన రైతులకు రూ.1300 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ :సీఎం జగన్**

**-రాష్ట్ర వ్యాప్తంగా 3.25 లక్షల టన్నుల రంగుమారిన, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం.**

**-ఈ 58 నెలల కాలంలో ఉచిత బీమా కింద రూ. 7,802 కోట్లను రైతులకు చెల్లించాం.**

**-నాలుగేళ్లలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదు..**

**ఇన్ పుట్ సబ్సిడీ విడుదల కార్యక్రమంలో సీఎం జగన్.**

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి మార్చి06:
మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ వర్షాభావం వల్ల, మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సీజన్ ముగిసేలోగా రైతన్నలకు తోడుగా, అండగా ప్రభుత్వం ఉంటుందనే భరోసాను కల్పిస్తూ అడుగులు ముందుకేస్తున్నామన్నారు. రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వాలు ఇంత క్రమం తప్పకుండా, పారదర్శకంగా చేయాల్సిన మంచి రాష్ట్రంలో ఎప్పుడూ చేయలేదు.
మొట్టమొదటి సారిగా పరిస్థితులు మార్చాం. గ్రామస్థాయిలో ఆర్బీకేలు, సచివాలయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్%--%2023లో ఏర్పడిన కరువు సాయంతో పాటు రబీ సీజన్ ఆరంభంలో గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి రాయితీ(పంట నష్టపరిహారం)ని ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విపత్తుల వల్ల నష్టపోయిన 11.59 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ. 1,294.58 కోట్ల పరిహారాన్ని ముఖ్యమంత్రి జగన్ బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు.

4

# విశాఖ విజన్ పేరిట జగన్ కొత్త నాటకం..

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి06:
ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై అతడి సోదరి పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎక్స్ ట్విటర్ ద్వారా మరోసారి వ్యంగ్రాస్త్రాలు సంధించారు.విశాఖ ప్రజలను మోసం చేసేందుకు విశాఖ విజన్ పేరిట కొత్త నాటకం ఆడుతున్నాడని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ విశాఖ విజన్ గళం ఎత్తుకుంటున్నాడని దుయ్యబట్టారు. పరిపాలనా రాజధానిలో ఇన్నాళ్లూ పాలనను ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు.ఆంధ్రుల తలమానికమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజనంటూ మండి పడ్డారు. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికలని , ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నా.. చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాపని ఆరోపించారు. గుట్టల్ని కొట్టడం, పోర్టులను అమ్మడం, భూములను మింగడం.. ఇదే విశాఖపై వైసీపీ విజన్ అని పేర్కొన్నారు.



# వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేసిన సీఎం జగన్.

**-30 మండలాల్లో 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాం, 4 లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం.**

**-గత ప్రభుత్వం నత్త నడకన పనులు చేసింది, మీ బిడ్డ యుద్ధప్రతిపాదిన పనులు పూర్తి చేసి మీకు అందించాడు- సీఎం జగన్.**

ఆంధ్ర ప్రగతి ప్రకాశం జిల్లా మార్చి06:
ప్రకాశం, నెల్లూరు, వైయస్ఆర్ జిల్లాల్లో దుర్భిక్ష ప్రాంతాల ప్రజల దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ మోహన్ రెడ్డి సాకారం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన నల్లమలసాగర్‌కు కృష్ణా జలాలను తరలించేందుకు వీలుగా మొదటి టన్నెల్‌ను 2021, జనవరి 13 నాటికి పూర్తిచేయించిన సీఎం జగన్.. రెండో టన్నెల్ తవ్వకం పనులను ఈ ఏడాది జనవరి 21 నాటికి పూర్తిచేయించి వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ ఇవాళ జాతికి అంకితం చేశారు. నాడు తండ్రి వైయస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు. నేడు కొడుకుగా సీఎం హోదాలో వైయస్ జగన్ ప్రారంభోత్సవం చేశారు. యుద్ధ ప్రాతిపదికన వెలిగొండ ప్రాజెక్ట్ జంట సొరంగాలు పూర్తి చేయించారు. ఆసియాలోనే అత్యంత పొడవైన సొరంగాలను పూర్తి చేసిన ప్రభుత్వం. ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని సీఎం జగన్ నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైనప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు, వెలిగొండ ప్రాజెక్ట్ 20 ఏళ్ల కల నేడు నేరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. “మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్ట్ నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది” అని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో మెట్ట ప్రాంతాలకు 4 లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం తెలిపారు.ఫ్లోరైడ్ పీడత ప్రాంతమంతంట మంచి జరిగే ప్రాజెక్ట్ అవుతుందని తెలిసి కూడా ఈ టన్నెల్



పూర్తి చేయటంలో గత ప్రభుత్వం నత్త నడక పనులు చేసిందని సీఎం ఆరోపించారు. రెండు టన్నెళ్లు ఉన్నాయి ఒక్కోకటి 18. 8కీ. మీ. ఉంటుందని, ఇందులో 2004- 14 వరకు 20 కీ.మీ పనులు పూర్తి చేశారని, అదే 2014-19లో కేవలం 6.4 కి.మి. పనులు మాత్రమే పూర్తైయ్యాయని తెలిపారు. మీ బిడ్డ ప్రభుత్వంలో దాదాపు 11 కీ. మీ టన్నెల్ పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన అందించామని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమం చేపట్టినందుకు సంతోషంగా ఉందని ఉద్ఘాటించారు

# ఆ ఒక్క ప్రశ్న జగన్‌ను.. ముప్పు తిప్పలు పెడుతోంది..!

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి06:
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీలో రాజకీయాలు వేడెక్కాయి. సీఎం జగన్ పై టీడీపీ అధినేత మరోసారి విరుచుకుపడ్డారు. బాబాయి హత్య కేసులో సమాధానం చెప్పడానికి జగన్ సిద్ధమా అంటూ ప్రశ్నించారు.ఈ పాలకులను పరిపాలించే హక్కు లేదని స్వయంగా ఆయన చెల్లెలు సునీత చెప్పారన్నారు. సోదరి పుట్టుకపై కూడా దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏ హత్య కేసు అయినా నాలుగైదు రోజుల్లో తేలుతుందని.. వివేకా హత్యకేసు అయిదేళ్లు అయినా ఇంకా తేలడం లేదని విమర్శించారు. అయితే ఈ విషయమై ఎవరి అవసరాలకు అనుగుణంగా వారు మాట్లాడతారా అని విశ్లేషకులు చెబుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు వివేకాను ఎవరు చంపారు అంటే చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ అని జగన్ ఆరోపించారు. తన అనుకూల మీడియాలో నారాసుర రక్తచరిత్ర అని పెద్ద ఎత్తున ప్రచారం కల్పించుకున్నారు.
ఆ తర్వాత జగన్ సీఎం అయి ఐదేళ్లు కావొస్తున్నా.. చంద్రబాబే చంపారని ఆరోపణలు చేసిన జగన్ ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక హత్య కేసు అది కూడా సొంత బాబాయిని చంపింది ఎవరో తేల్చలేకపోయారని



విమర్శిస్తున్నారు. దీనికి సీఎం జగన్ సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.
ఈ విషయంలో జగన్ చెల్లెలు సునీత కానీ.. షర్మిళ కానీ ఎవరిని ఇందులో నిందితులగా చెబుతున్నారో మన అందరికీ తెలిసిందే. జగన్ చంపారని చెప్పడం లేదు.. కానీ చంపినవారికి జగన్ అండగా నిలబడ్డారు అని వారు ఆరోపిస్తున్నారు. మరోవైపు గత ఎన్నికల ముందు చంద్రబాబుపై పుంఖానుపుంకాలుగా ఆరోపణలు చేసిన వైసీపీ ఈ ఐదేళ్లలో ఒక్కసారి కూడా వివేకా హత్య కేసు గురించి మాట్లడలేదు. నాడు ప్రతిపక్ష నేత హోదాలో సీబీఐ విచారణ కావాలన్నారు. ఇప్పుడేమో అవసరం లేదన్నారు. ఏపీలో రెండు కేసులు ఎప్పుడూ తేలవని విశ్లేషకులు అంటున్నారు. అందులో ఒకటి కోడి కత్తి కేసు.. రెండోది వివేకా హత్య కేసు. వీటిని రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారు తప్ప మరేదీ లేదు.

# కడప టిడిపి ఎంపీగా వివేకా సతీమణి సౌభాగ్యమ్మ..?

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి06:
మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య ఘటన ఈసారి కడప జిల్లాలో ఎన్నికల అంశంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వివేకా సతీమణి వైఎస్ సౌభాగ్యమ్మను కడప ఎంపీ సీటుకు అభ్యర్థిగా నిలిపే అంశం పరిశీలించాలని ఆ జిల్లా టీడీపీ నేతలు కొందరు అధిష్ఠానం ముందు ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనను టీడీపీ అధిష్ఠానం పరిశీలనలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఐదేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల ముందు వివేకా పులివెందులలోని తన ఇంట్లోనే హత్యకు గురైన విషయం తెలిసిందే. తన తండ్రిని కిరాతకంగా హత్య చేసిన వారిని శిక్షించి, న్యాయం చేయాలని కోరుతూ ఆయన కుమార్తె డాక్టర్ సునీత అప్పటినుంచి పోరాడుతున్నారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోర్టులో పిటిషన్ వేసిన జగన్, తర్వాత దానిని ఉపసంహరించుకోవడం, కోర్టు ఆదేశంతో దర్యాప్తు చేపట్టిన సీబీఐ వేగంగా అడుగులు ముందుకు వేయలేకపోవడం చర్చనీయాంశాలయ్యాయి. జగన్‌కు సోదరుడి వరుసయ్యే ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయన తండ్రి వైఎస్ భాస్కర రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసి జైలుకు పంపారు.
కడప ఎంపీ సీటుకు పోటీ వస్తున్న వివేకాను అడ్డు తొలగించుకోవడానికే ఆయనను హత్య చేశారని అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఆరోపించారు. ఈ కేసు ఎటూ తేలకుండా జీడిపాకంలా సాగుతుండటంతో వివేకా కుమార్తె సునీత ఇటీవల నోరు విప్పారు. తన తండ్రి హత్యకు కారకులైన వారికి శిక్షపడాలంటే ఈసారి ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేయవద్దని ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తద్వారా తన తండ్రి హంతకులకు జగన్ నుంచి రక్షణ లభిస్తోందని తేటతెల్లం చేశారు. ఈ నేపథ్యంలో వివేకా సతీమణి సౌభాగ్యమ్మను అవినాశ్ రెడ్డిపై పోటీకి నిలిపితే మంచి ఫలితం ఉంటుందని ఆ జిల్లా టీడీపీ నేతలు ఇటీవల చంద్రబాబు వద్ద ప్రతిపాదించారు. సౌభాగ్యమ్మను నిలపాలన్న ప్రతిపాదనను కొంత కాలం క్రితం వరకూ టీడీపీ నాయకత్వం అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఆ కుటుంబాల మధ్య వివాదంలో తాము జోక్యం చేసుకోరాదని అనుకొంది. కానీ, వివేకా హంతకులకు ప్రజాకోర్టులో అయినా శిక్ష పడాలని సునీత బహిరంగంగా విజ్ఞప్తి చేసిన తర్వాత వాతావరణం మారినట్లు కనిపిస్తోంది. ఈ ప్రతిపాదనపై సునీత కుటుంబం స్పందన ఏమిటో తెలియరాలేదు. టీడీపీ అధినాయకత్వం కూడా ఇంకా తన స్పందనను బయటికి వ్యక్తం చేయలేదు. ఈ ప్రతిపాదనపై పరిశీలన జరుపుతున్నట్లు మాత్రం ప్రచారం జరుగుతోంది.



## ఇన్పుట్ సబ్సిడీ క్రింద 27,138 మంది
# రైతులకు 26.87 కోట్ల జమ.

**-జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 06:
వర్షాభావ పరిస్థితుల వల్ల 2023 ఖరీఫ్ సీజన్ గాను దెబ్బతిన్న పంట రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద 27,138 మంది రైతులకు 26.87 కోట్ల జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందించడంలో భాగంగా రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీని బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి మోహన్ రావు తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిన 6 మండలాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల 2023 ఖరీఫ్ సీజన్ లో దెబ్బతిన్న పంట రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద





27,138 మంది రైతులకు 26.87 కోట్ల జమ చేశామన్నారు. బేతంచెర్ల మండలంలో 11,999 మంది రైతులకు 11.12 కోట్లు, బనగానపల్లె మండలంలో 4888 మందికి 4.89 కోట్లు, గడివేముల మండలంలో 1030 మందికి 1.08 కోట్లు, మిడుతూరు మండలంలో 5605 మందికి 6.1 కోట్లు, పగిడ్యాల మండలంలో 3264 మంది రైతులకు 3.2 కోట్లు, పాణ్యం మండలంలో 352 మందికి 4.1 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా ఏ సీజన్లో పంట నష్టపోయిన రైతులకు అదే సీజన్లో ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు, ఖరీఫ్ సీజన్లో కరువు మండలాలుగా గుర్తించిన ఆరు మండలాల్లో పంట నష్టపోయిన రైతులకు దాదాపు 27 కోట్లు జమ చేశామన్నారు. వ్యవసాయ, విద్యుత్తు, నీటిపారుదల రంగాలలో వినూత్న మార్పులు తీసుకొస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనన్నారు, వ్యవసాయ రంగానికి నీటిపారుదల పెంచాలన్న ఉద్దేశంతోనే ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం ఎగువ చర్లపల్లి వద్ద పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు జంట టన్నెల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రైతులకు చెక్కును పంపిణీ చేశారు.

## కేంద్ర నిధులతో గ్రామాలు అభివృద్ధి...
# రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి నిల్.

**-గోస్పాడు లో బిజెపి కార్యాలయం ప్రారంభం.**
**-ఎమ్మెల్యే శిల్పా రవి గ్రామాల్లో అభివృద్ధి చేశారా.?**







ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చేసింది శూన్యమని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు తెలిపారు. నంద్యాల నియోజకవర్గం లోని గోస్పాడు లో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు అభిరుచి మధు గ్రామానికి చేరుకోవడంతో ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ పుల వర్షం కురిపిస్తూ, డప్పు వాయిద్యాల మధ్య పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి శూన్యం అని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు నంద్యాల నియోజక వర్గంలో పల్లెకు పోదాం, ప్రజా పోరు యాత్రలో గ్రామాల్లో పర్యటించి సమస్యలు, అభివృద్ధి గుర్తించామని అన్నారు. నంద్యాల నియోజకవర్గానికి దేశ వ్యాప్తంగా గుర్తింపు వుందని ఇక్కడి నుంచి రాష్ట్రపతి, ప్రధానిని ఎన్నుకున్న చరిత్ర వుందని అన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా త్రాగు, సాగునీరు, కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులతో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సాగునీరు లేకపోవడంతో వ్యవసాయ పనులు లేక వలసలు మొదలయ్యాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో అభివృద్ధి దూరమైంది అని ఆరోపించారు. ప్రధాని త్రాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న ఆదర్శ గ్రామం పాండు రంగాపురం లో సమస్యలు అన్నీ ఇన్నీ కావన్నారు. ప్రభుత్వం నుంచి అవార్డ్ పొందినా నేటికీ స్మశాన వాటిక లేకపోవడం దారుణం అన్నారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో రోడ్లు, కాల్వలు, స్మశాన వాటిక లు లేవన్నారు. శిల్పా కుటుంభం 20 ఏళ్లుగా అధికారంలో ఉన్నా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనించాలంటే బిజెపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ కోట్లాది రూపాయల తో అభివృద్ధి చేస్తున్నారని గుర్తుచేశారు. బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరిస్తే, రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కసెట్టి చంద్ర శేఖర్, ప్రసాద్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మి రెడ్డి, బాలు, మదు గోపాల్, నక్కా నగేష్, గురు బ్రహ్మ, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఎం విశ్వకర్మ పథకం - పైన అవగాహన సదస్సు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
నంద్యాల జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామకృష్ణ విద్యా సంస్థల అధినేత శ్రీ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ స్వయం ఉపాధి కొరకు మరుగున పడుతున్న చేతివృత్తులను పునరుద్ధరించాలని ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో ఈ పథకం రూపొందించిందని అలాగే భవిష్యత్ భావితరాలు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలని తద్వారా దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ సహాయ సంచాలకులు డివిఎస్ మూర్తి మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ యువజన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందుకోవాలని కొనియాడారు. జిల్లా పరిశ్రమల శాఖ నుండి చంద్రశేఖర్ (ఐ పి ఓ) మాట్లాడుతూ పరిశ్రమల శాఖ నుండి కావలసిన సంపూర్ణ సహకారాన్ని పరిశ్రమకుస్థాపనకు కావలసిన విషయ






పరిజ్ఞానాన్ని అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీ కె రాజమహేంద్రనాథ్ మాట్లాడుతూ ఎంచుకున్న పారిశ్రామిక రంగంపై సంపూర్ణ సమాచారంతోపాటు బ్యాంకర్ల తో సమన్వయం రాయితీలు తదితర అంశాలపై అవగాహన అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు పారిశ్రామిక రంగంలో అనేక సులభతరమైన పద్ధతులు తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కావలసిన సూచన సలహాలు స్వయం ఉపాధి రంగానికి సంబంధించిన అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఎల్ డి ఎం రవీందర్ గారు మాట్లాడుతూ బ్యాంకుల నుండి రుణ సదుపాయం పొందే విధివిధానాలు వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీమతి హరిత మాట్లాడుతూ కుటుంబ ఆధారిత వ్యాపారాలలో నిమగ్నమైన చేతులు మరియు పనిముట్లతో చేసే చేతి వృత్తిదారుల కొరకు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు అలాగే సదస్సు కూడా నిర్వహించడం జరుగుతుందన్నరు. కార్యక్రమంలో డి.వి.ఎస్.ఆర్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్, పి నాగ కుమార్ అపెడ, సిఎస్సి సెంటర్ ప్రతినిధులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేరును తొలగించపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించిన ముస్లిం ప్రజా సంఘాలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట స్వాతంత్ర్య సమర యోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను కించపరిచే విధంగా స్థూపంపై శిల్పా పేరు పెట్టడాన్ని మండి పడ్డాయి.
ఈ సందర్భంగా ముస్లిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా లో పాల్గొన్న నాయకులు బాబా ఫకృద్దీన్ మౌలానా సలాం సోహైల్ రానా మహబూబ్ బాషా సద్దాం నూర్ బాషా మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధులను కించపరిచే విధంగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తమ ఉనికి కాపాడుకోవడం కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్తూపం పై తన పేరు రాసుకోని వైసీపీ రంగులు వేయడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ముస్లింల పక్షపాతిన అంటూ మరోసారి రాబోయే ఎన్నికల్లో ముస్లింల ఓట్లు దండుకోవాలని చూస్తున్నా ఎమ్మెల్యే శిల్పాకు ముస్లింలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని,
ఎమ్మెల్యే ఉన్నదాన్ని లేనిదానిగా సృష్టించి వింత పొగడలకు పోవడం తగదని
ఎన్నో ఏళ్లుగా మౌలానా అబుల్ కలాం సర్కిల్ గా పేరు గాంచిన సర్కిల్ ను మళ్లీ పేరు నామకరణం చేస్తామంటూ రాజకీయం చేయడం సరికాదని ముస్లింలపై నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్తూపం పై తన




పేరును వైసీపీ రంగులను తొలగించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అక్బర్ బాషా. ఫరూక్ ఇర్ఫాన్. కలాం. చాంద్. సమివుల్లా. ముల్లా ఖాజా హుస్సేన్. జాకీర్. ఖాదర్ కింగ్ సలీం నగర్ వాసులు పాల్గొన్నారు.

# ఓల్డ్ టౌన్ అభివృద్ధి కోసం దృడ నిశ్చయంతో పని చేస్తున్నాము.

-ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
నంద్యాల పట్టణంలోని ఓల్డ్ టౌన్ అభివృద్ధికి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దృడ నిశ్చయం తో పని చేస్తున్నామని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. ఓల్డ్ టౌన్ అభివృద్ధిలో భాగంగా ఒకటవ వార్డులో 20 లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఓల్డ్ టౌన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది, ప్రాధాన్యత ప్రాతిపదికన అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ఏ ప్రాంతంలో చూసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పనులు శాశ్వత గుర్తులుగా నిలిచాయన్నారు. జిల్లా అయిన తర్వాత నంద్యాల రూపురేఖలు మారాయని. అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో మంచి చేసిన వైఎస్సార్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఎమ్మెల్యే గా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మభూన్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, పట్టణ అధ్యక్షుడు పున్న శేషయ్య, కౌన్సిలర్ శాదిక్ భాష ,దేశం సుధాకర్ రెడ్డి వార్డు వైసిపి నాయకులు మాజీ కౌన్సిలర్స్ మునయ్య, కన్నమ్మ, ఎర్రన్న ,తిమ్మరాజు, ఓబులేసు, బాబు, జయకుమార్, మధుబాబు, సాయిబాబా, బోడెన్న, అర్జున్, శేఖర్, నాగేంద్ర, మరియు తదితరులు పాల్గొన్నారు.





# టైలర్ల సంక్షేమ,అభివృద్ధికి నావంతు కృషి చేస్తాను.

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హులైన టైలర్లకు నేరుగా వారి ఖాతాల్లో ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా నంద్యాలలోని టైలర్ ల యొక్క సంక్షేమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం నంద్యాల పట్టణం మున్సిపల్ హై స్కూల్ సమీపంలోని గుర్రాల పేటలో ది నంద్యాల జిల్లా మగ్గం వర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా టైలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి, స్థానిక కౌన్సిలర్ తమిమ్, కోఆప్షన్ సభ్యులు సలాముల్లా, మహమ్మద్ రఫీ, టైలర్స్ అసోసియేషన్ నాయకులు హాజరయ్యారు.
రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించి వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించేందుకు వివిధ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా టైలర్స్ యొక్క సంక్షేమ అభివృద్ధికి ఆర్థికంగా చేయూత అందిచడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలలో ప్రధానంగా ఇల్లులేని అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఇంటిని ఇంటి స్థలాలను కేటాయించే ఏర్పాట్లను చేపడుతామని హామీ ఇచ్చారు. నంద్యాలలో 5వేల పైగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటికి 3600 పైచిలుకు ఇళ్ల పట్టాల ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా 2వేల మందికి పైగా పంపిణీ చేయాలని, పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలపై టిడిపి నాయకులు కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం జరిగిందని, ఇది ఎంతో దుర్మార్గమైన చర్యలన్నారు. ఇటువంటి వారిని రానున్న ఎన్నికల్లో ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల అధికారంలో ఉన్నా కూడ ప్రజలకు అందించిన పథకాలు ఏ ఒక్కటి గుర్తు ఉండేవి చేయలేదని పేర్కొన్నారు. అదే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అమ్మ ఒడి , జగనన్న విద్యా దీవన, జగనన్న వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, ఈ బీసీ నేస్తం, కాపు నేస్తం, కళ్యాణమస్తు షాది తోఫా, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. అలాగే నాడు నేడు ద్వారా అనేక పాఠశాలలను అభివృద్ధి చేశామని వాటి రూపురేఖలను మార్చేశామన్నారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ ను కోటి రూపాయలకు పైగా వెచ్చించి విద్యార్థులకు అవసరమైన అన్ని తరగతి గదులను, సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. పేద పిల్లలు ఇంగ్లీష్ విద్యను అభ్యసించి ఉన్నత చదువులను చదివి మంచి ఉద్యోగాలను సాధించాలని జగన్మోహన్ రెడ్డి సత్సంకల్పంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టడం జరిగిందని, అయితే టిడిపి నాయకులు, జనసేన పవన్ కళ్యాణ్ దుర్మార్గపు ఆలోచనలతో వ్యతిరేకించడం జరిగిందన్నారు. ఉన్నత



ఉద్యోగాలను సాధించాలంటే ఇంగ్లీషులో ప్రావీణ్యం ఉండాలని ఇంటర్వ్యూలలో కాంపిటీటివ్ పరీక్షలలో ఆంగ్ల మాధ్యమంలో ప్రతిభను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. కేవలం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడమే వారి యొక్క బాధ్యత అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



# ముస్లిం మైనార్టీ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.

## -10 న నంద్యాలలో మైనార్టీ హక్కుల మహా గర్జనను విజయవంతం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 06:
అనాదిగా అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతూ పేదరికంలో మగ్గుతున్న మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. హరూన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం నంద్యాలలో ఈ నెల 10 న ముస్లిం మైనార్టీల హక్కుల మహా గర్జనకు వేలాది గా రావాలని పిలుపునిచ్చారు.దేశ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు చెందిన వక్స్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణ ఇక్యమత్యంగా పోరాడుదామని అన్నారు.రాష్ట్రంలో వాక్స్ చెందిన సుమారు66 వేళ భూములు వున్నా సగం భూ కబ్జా దారుల కబంధహస్తల్లో నలిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.కర్నూల్ జిల్లాలో సుమారు 30 వేల భూములు ,విలువైన స్థలాలు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా రాజకీయ పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంక్ గా గుర్తించి పాబ్బం గడుపుతున్నారని అన్నారు.మైనార్టీలకు కంటి తుడుపు చర్యగా అధికారాలు లేని శాఖలు కేటాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారు అని ఆరోపించారు.ముస్లిం మైనార్టీలు ఇప్పటికైనా మేల్కొని మన హక్కులు



సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అన్నారు.మా ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఆంధ్ర ప్రదేశ లో 66 వేల ఎకరాలకు పైగా ఉన్న వాక్స్ భూములు రక్షించాలి, అన్యాక్రాంతం అయిన భూముల పరిరక్షణ చేసి పేద ముస్లిం మైనార్టీలకు పంపిణీ చేయాలన్నారు. వక్స్ బోర్డ్ కు చెందిన స్థలాల్లో షాపింగ్ మాల్స్,కాంప్లెక్స్ లు నిర్మించి ముస్లిం మైనార్టీలకు లీజుకు ఇవ్వాలన్నారు.ప్రత్యేక ముస్లిం మైనార్టీ కార్పొరేషన్లను పునరుద్ధరించాలని ,పేద ముస్లిం లకు రుణ సదుపాయం కల్పించాలని అన్నారు.దేశ,విదేశీ చదువుల కోసం ఆర్థిక సహాయంతో పాటు స్కాలర్ షిప్స్ ఇవ్వాలన్నారు. షాదీ ముబారక్,పండుగ తొఫా పథకాలు అందించాలన్నారు.ఉర్దూ యూనివర్సిటీలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.ప్రతి జిల్లాలో వ వ క్స్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.కర్నూల్ లో శిధిలావస్థలో వున్న యునాని కాలేజీ అభివృద్ధికి నిధులు కేటాయించి భవనాలు నిర్మించాలని అన్నారు.అన్యాక్రాంతమైన వక్స్ భూములు గుర్తించడానికి గ్రూప్ వన్ స్థాయి అధికారిని నియమించి జుడిషియల్ అధికారాలు కల్పించాలని కోరారు.రాజకీయ పార్టీలు ఎంపి,ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు.అధికార పార్టీలు ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన నేతలకు ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్గిన మంత్రిత్వ శాఖలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన కాంట్రాక్ట్ వర్కర్స్ ని స్కిల్డ్ సెమిస్కిల్డ్ వేతనాలు వర్తింపచేయకపోతే పనులను నిలిపివేస్తాం.

## – సిఐటియు

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
నంద్యాల పట్టణంలో దాదాపుగా 20 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ లాంటి విభాగాలలో పనిచేస్తున్నారు. వారిలో అన్ని రకాలుగా అర్హతలు జీవో నెంబర్ ఏడు ప్రకారం అర్హులుగా ఉన్న చాలా మంది కార్మికులు ఉన్నారు. గతంలో అన్ని రకాల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఆప్కాస్ కి వీళ్ళ వివరాలను పంపించే సందర్భంలో గత మున్సిపల్ కమిషనర్ బదిలీ అయినారు. ఆ ఫైల్ పెండింగ్లో ఉంది. కనుక మీరు వెంటనే మళ్ళీ అర్హులైన 22 మంది వర్కర్స్ ను స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, అర్హత కలిగిన కార్మికులందరికి శిక్షణ ఇచ్చి స్కిల్డ్ ,సెమి స్కిల్డ్ వేతనాలు వర్తించేలాగున రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగలరని కోరుతూ నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్ , కే మహమ్మద్ గౌస్ ,యూనియన్ నాయకులు కృష్ణయ్య, రామకృష్ణ, ఆదాము, కృష్ణ, రామాంజనేయులు, నాగేశ్వరరావు, కర్ణ లతోపాటు వందమందికి పైగా కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్ ,కె. మహమ్మద్ గౌస్, యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి లు మాట్లాడుతూ.. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 26 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉండడం నంద్యాల మున్సిపల్ పట్టణానికే క్రెడిట్ దక్కుతుందని, కార్మికుల దగ్గర డబ్బులుంటే చాలు ఎలాంటి అర్హత లేకుండా స్కిల్ వేతనాలు జారీ చేస్తామని కార్మికులను మభ్యపెట్టి ఇప్పటికే 13 మంది కార్మికులు అధికారులకు కొంత సొమ్ము చెల్లింపులు జరగడమే తడవుగా వారికి రేపు మాపో వేతనాలు ఇచ్చే అవకాశం ఉందని ఇంత దుర్మార్గంగా అధికారులు ఉండడం మునుపేన్నడు లేదని, అర్హులైన ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్ ఇతర అన్ని విభాగాలలో పని చేసే కార్మికులు ఉన్న వారిని గుర్తించకుండా సీనియార్టీ లేకున్నా అర్హత లేకుండా ఎలాంటి



సర్టిఫికెట్లు వెరిఫికేషన్ లేకుండా ఆప్కాస్ కు పంపించి ఆమోదింప చేయడం వెనక తీరును విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ గారిని కోరిన నేటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో ధర్నా చేయడం జరుగుతుందని, రేపటినుండి నంద్యాల పట్టణంలో అన్ని రకాల ఇంజనీరింగ్ విభాగంలోని పనులన్నింటినీ నిలిపివేస్తున్నామని ప్రజల సహకరించాలని, మున్సిపాలిటీలో జరుగుతున్న కార్యకలాపాలను ప్రజలు గమనించాలని, కార్మికుల పక్షాన నిలబడాలని కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు గా పోరాటం చేస్తామని అండగా నిలబడాలని కోరారు.



# నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలి.

## -జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 05:
త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్ల ప్రక్రియ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరపున హరి, ప్రసాద్ రెడ్డి, ఆంజనేయులు, సిపిఎం పార్టీ తరపున పూల నరసింహులు, బిజెపి తరపున చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి తరపునన రామిరెడ్డి, నరసింహారెడ్డి, అనిల్ అమృతరాజ్, కాంగ్రెస్ పార్టీ తరపున రియాజ్ బాషా, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు నామినేషన్ల ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏం చేయాలి.. ఏం చేయకూడదు అన్న అంశాలపై పూర్తి స్పష్టత ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదన్నారు. ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, వీలైనంతవరకు ముందుగానే నామినేషన్ వేసుకునేలా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. సంబంధిత ఆర్ఓ ముందుగానే చెక్ చేసుకుని ఏదైనా వివరాలు అవసరమైతే సమాచారం అందిస్తారన్నారు. రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల కమీషన్ సూచనలు, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన ఉన్నవారినే పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణపై సంబంధిత రిటర్నింగ్ అధికారుల నుండి ప్రతిపాదనలు తీసుకొని ఎన్నికల కమిషన్ కు సమర్పిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# దేవనగర్‌లో శంఖారావం కిట్ల పంపిణీ.

## - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
నంద్యాల టౌన్ 26 వ వార్డు 27 వార్డ్ నందు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించి శంఖారావం కిట్లను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ సందర్భంగా 26 వ వార్డు టిడిపి ఇంఛార్జి మాజీ కౌన్సిలర్ పల్లె చిన్న వెంకటసుబ్బయ్య , 27 వ వార్డు కౌన్సిలర్ జైన బి , మాజీ కౌన్సిలర్ దస్తగిరి , 34 వార్డ్ అహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు గారు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తెలియజేయడం జరిగిందని , అలాగే నిన్న జయహో బీసీ సభలో విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ ని కూడా ప్రజలకు వివరించడం జరిగిందని అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో పొందపరిచిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందని దీని ద్వారా ప్రజలు చాలా లబ్ధి పొందుతారని కావున తెలుగుదేశం పార్టీకి ఓటేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకోవాలని నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ని ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైలాన్ పై చూపుతున్న ఉత్సాహం అభివృద్ధిపై చూపాలని తెలిపిన మాజీ మంత్రి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి ఫారుక్ మంచి చేసి ఉంటే అలాగే నంద్యాల ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది ఎవరనేది ప్రజలు గుర్తించి రాబోయే ఎన్నికలలో తనను గెలిపించాలని వయసు రీత్యా ఈ ఎన్నికలు తనకు చివరి ఎన్నికలని ఫారుక్ ప్రజలను అభ్యర్థించారు. టిడిపి కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన పైలాన్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే శిల్ప రవి చూపుతున్న ఉత్సాహం ప్రజల బాగు కోసం చూపాలన్నారు. గతంలో నంద్యాల పట్టణంలో రహదారులు నిర్మించినప్పుడు మాజీ ప్రధాని అలాగే మాజీ మంత్రుల పేర్లు శిలాఫలకాలపై సొంత ఖర్చులతో నిర్మించడం జరిగిందని, ఇప్పుడు ఎమ్మెల్యే రవి తన సొంత నిధులు ఖర్చు చేసి పైలాన్ ప్రారంభోత్సవం చేస్తే బాగుంటుందని ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం మంచిది కాదని హితవు పలికారు. అన్న క్యాంటీన్ మూసివేసి పేద ప్రజలకు చౌకగా మంచి రుచి కరమైన భోజనాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు దూరం చేశారని, ఇంటి పన్నులు చెత్త పన్నులు అధిక శాతం పెంచి ప్రజలకు ఆర్థిక భారం మోపారని అలాగే ఒకవైపు అమ్మబడి ఇస్తూ మరోవైపు కరెంటు చార్జీలో ఇతర పన్నుల రూపేనా ప్రభుత్వం ఇస్తున్న దాని కంటే వసూలు చేసేది ఎక్కువ ఉందని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పై ప్రజలు విసిగిపోయారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నంద్యాల మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకుంటామని పైలాన్ ఖర్చులను కమీషనర్ నుండి రాబడతామని హెచ్చరించారు. తనకు ఇవే చివరి ఎన్నికలని ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు



# మహా శివరాత్రి సందర్భంగా భద్రతా ఏర్పాట్ల పరిశీలన.

-సిబ్బందికి కేటాయించిన బ్యారెక్స్ ను ఆకస్మికతనిఖీ.

-బందోబస్తు సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలుజారీ.

-మీకు కేటాయించిన విధులలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.

-జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
శ్రీశైలంలో జరుగుచున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రత చర్యలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు హరిహరరాయ గోపురం, మల్లమ్మ కన్నీరు, నంది మండపం, ఆర్టీసీ బస్టాండ్, నంది సర్కిల్, టోల్గేట్, సాక్షి గణపతి, ముఖద్వారం, పాలధార పంచదార, శివాజీ గోపురం మొదలగు ట్రాఫిక్ పాయింట్స్ ఆకస్మికంగా తనిఖీ చేసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచనలు సలహాలు ఇచ్చారు .

అనంతరం సిబ్బందికి కేటాయించిన బ్యారెక్స్ ను సందర్శించి సిబ్బందికి ఏర్పాటు చేసినా వసతులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతూ ఆహార సదుపాయాలు, ఫ్యాన్లు , విద్యుత్ సౌకర్యం, స్నానం చేయుటకు కావలసిన వసతులు ఉన్నాయని అడిగి తెలుసుకొని సిబ్బంది ఏ ఇబ్బందులు లేకుండా ఉద్యోగం చేయుటకు అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. మరియు మీకు కేటాయించిన విధులలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏ అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని





ఆదేశించారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం బందోబస్తు సిబ్బందిని 9 సెక్టార్లుగా విభజించడం జరిగింది. ప్రతి సెక్టార్ కు ఇద్దరు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, మరియు ఇద్దరూ లేదా నలుగురు సబ్- ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను నియమించడం జరిగింది.

ట్రాఫిక్ మొత్తాన్ని సెక్టార్ 07 కింద తీసుకొని అందులో 10 జోన్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ ట్రాఫిక్ బందోబస్తు సిబ్బంది అందరికీ ఇద్దరు డిఎస్పీ స్థాయి అధికారులను 16 మంది ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను 36 మంది ఎస్ఐ స్థాయి అధికారులను నియమించి పటిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.

మొత్తం బందోబస్తు అంతటికీ ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 07 మంది డిఎస్పీలు, 37 మంది ఇన్స్పెక్టర్లు, 66 మంది సబ్-ఇన్స్పెక్టర్ లు,194 మంది %ఎజ /ాూ×% లు, 297 మంది పోలీసులు, 37 మంది ఉమెన్ పోలీసులు, 196 మంది హెూంగార్డ్స్ ,11 మంది ఉమన్ హెూంగార్డ్స్ మొత్తం 866 మందిని ఇప్పటివరకు బందోబస్తుగా నియమించడం జరిగిందని, ఇంకా ఇతర జిల్లా నుంచి సిబ్బంది రావాల్సి ఉందని మొత్తం 1619 సిబ్బందితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండుట కొరకు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందిని జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. ప్రవీణ్ కుమార్ , ఆత్మకూరు డి.ఎస్.పి శ్రీనివాసరావు, శ్రీశైలం ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఎస్సై గంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

# మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం

గతేడాది ఖరీఫ్ వర్షాభావం వల్ల నష్టపోయిన రైతులకు, ఈ రబీ సీజన్లో మిచాంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసాను కల్పిస్తూ అడుగులు వేస్తున్నాం. ఏపీలో ఈ మాదిరిగా ప్రభుత్వాలు రైతులకు ఏదైన నష్టం జరిగితే ఇంత పారదర్శకంగా చేసిన సందర్భాలు లేవు. ఏ రోజు కూడా ఇలాంటి పరిస్థితి గత ఐదేళ్లలోజరగలేదు. మొట్ట మొదటిసారిగా పరిస్థితులు మారాయి. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థ, ఆర్బీకే వ్యవస్థలు రావడంతో పరిస్థితులు మారాయి. పంట వేసిన వెంటనే ఈ%--%క్రాప్ నమోదు చేస్తున్నారు. పూర్తి డేటా అందుబాటులోకి రావడంతో వరదలు, మరో కారణం వల్ల ఏ పంట నష్టం జరిగినా అత్యంత పారదర్శకంగా జాబితాను రూపొందిస్తున్నాం. సచివాలయ పరిధిలో లిస్ట్ ఏర్పాటు చేసి రైతులు చూసుకునే వెసులుబాటు కూడా అందుబాటులో ఉంటుంది. ఇలాంటి గొప్ప వ్యవస్థ గ్రామ స్థాయిలోకి రావడం, ఎక్కడా కూడా వివక్ష లేకుండా పూర్తి పారదర్శకంగా పరిహారం అందజేస్తున్నాం. ప్రతి రైతుకు కూడా అందాల్సిన సాయం, అందాల్సిన సమయంలో అందిస్తున్నది కేవలం ఈ 57 నెలల పాలనలోనే జరుగుతుంది. నిజంగా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని సంతోషంగా చెబుతున్నాను. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. ఈ రోజు ప్రభుత్వం నమ్మకం కలిగిస్తూ అడుగులు ముందుకు వేస్తోంది.

మిచాంగ్ తుపాన్లో పంట నష్టపోతే, రంగు మారిన ధాన్యం గతంలో ఎప్పుడూ చూడలేదు. ఈ ప్రభుత్వంలో రైతు నష్టపోకూడదని మొట్ట మొదటిసారిగా అటువంటి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నాం. మిచాంగ్ తుపాన్లో రంగుమారిన, తడిసిన ధ్యానం 3 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. అన్ని రకాలుగా అందాల్సిన సాయాన్ని అందించాం.

గతేడాది ఖరీఫ్లో వర్షాభావం, రబీలో వచ్చిన మిచాంగ్ తుపాన్లో నష్టపోయిన 11.60 లక్షల మంది రైతులకు ఇన్ఫుట్ సబ్సిడీగా రూ.12.90 కోట్లు ఈ రోజు విడుదల చేస్తూ అడుగులు ముందుకు వేస్తున్నాం.

ప్రతి అడుగులోనూ కూడా రైతులకు ఎప్పుడు సహాయం అందాలి. ఎప్పుడు తోడుగా ఉండాలని సమయానికి అందిస్తున్నాం. ఈ 58 నెలల కాలంలో 58.56 లక్షల మంది రైతులకు రూ.7800 కోట్లు ఇన్స్రెన్స్ సొమ్ము అందించాం. రైతుల నుంచి ప్రీమియం కట్టించుకోలేదు. గత ప్రభుత్వ పాలనతో పోల్చితే ఇన్సూరెన్స్ 30.08 లక్షల మందికి మాత్రమే అందించారు. ప్రతి ఏటా చంద్రబాబు పాలనలో కరువే. రూ.3411 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం ఇచ్చింది.

మన ప్రభుత్వం వచ్చిన తరువాత దేవుడి దయతో వర్షాలు సకాలంలో పడుతున్నాయి. కరువు మండలాలు ప్రకటించాల్సిన అవసరం రాలేదు. 54.50 లక్షల మందికి తోడుగా నిలిచాం. రైతులకు ఈ%--%క్రాప్ ద్వారా ఇన్సూరెన్స్ అందిస్తున్నాం. గతంలో రైతులు బ్యాంకు రుణాలు తీసుకున్న సమయంలోనే 5 శాతం ప్రీమియం తీసుకునేవారు. అలాంటి పరిస్థితి నుంచి ఈ రోజు ఎన్నో మార్పులు జరిగాయి.

ఇది కొత్త ఒరవడి అన్నది ఈ 58 నెలల పాలనలోనే జరిగింది. ప్రతి రైతుకు రూ.31500 ఇచ్చింది గతంలో ఎప్పుడూ లేదు. రైతులు సాగు చేసే సమయంలో ప్రభుత్వం అండగా నిలిచిన సందర్భాలు ఎప్పుడూ లేవు. 63 శాతం మంది రైతులకు 0.5 హెక్టార్ మాత్రమే భూములు ఉన్నాయి. ఈ రైతులకు క్రమం తప్పకుండా రైతు భరోసా సాయం క్రమం తప్పకుండా అందిస్తుండటంతో రైతులకు 80 శాతం పెట్టుబడిసాయంగా ఉపయోగపడుతోంది.

ఈ నాలుగేళ్లలో సమృద్ధిగా వర్షాలు కురిశాయి. గతేడాది మాత్రం కొంత వర్షాభావ పరిస్థితుల్లో 7 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాం. ఈ ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు ఈ రోజు నష్టపరిహారం అందిస్తున్నాం. ఈ రోజు రూ.840 కోట్లు ఇన్ఫుట్ సబ్సిడీ అందిస్తున్నాం. మిచాంగ్ తుపాన్లో నష్టపోయిన 4.60 లక్షల మందికి ఇన్ఫుట్ సబ్సిడీ అందిస్తున్నాం. 11 లక్షల మంది రైతులకు రూ.1300 కోట్లు ఇన్ఫుట్ సబ్సిడీ అందిస్తున్నాం. రైతు ఎక్కడా కూడా నష్టపోకూడదు. ప్రత్యామ్నయ పంటల సాగు కోసం విత్తనాలు అందిస్తున్నాం. ఉలువలు, అలసందా, కందులు, రాగి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటల సాగు కోసం 30 వేల క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశాం.

మిచాంగ్ తుపాన్లో నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాం. ఆర్బీకేల ద్వారా సరఫరా చేసి రైతులకు తోడుగా నిలిచాం. ఇది మీ ప్రభుత్వం ..మీకు ఏ ఇబ్బంది వచ్చినా కూడా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుంది. ఈ కార్యక్రమం వల్ల నష్టపోయిన రైతులకు ఊరట రావాలని ఆకాంక్షిస్తూ సీఎం వైయస్ జగన్ బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో ఇన్ఫుట్ సబ్సిడీ జమ చేశారు

# వైసీపీకి మరో సిట్టింగ్ ఎమ్మెల్యే షాక్..

## జగన్ పై కీలక వ్యాఖ్యలు..!!

ఆంధ్ర ప్రగతి చిత్తూరు మార్చి 06: వైసీపీకి మరో సిట్టింగ్ ఎమ్మెల్యే షాక్ ఇచ్చారు. సీఎం జగన్ పై కీలక వ్యాఖ్యలు చేయడంతో పాటు జనసేనలో చేరనున్నానంటూ ప్రకటించారు. రాబోయే ఎన్నికలకు టికెట్ నిరాకరించడంతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురైయ్యారు. ఆ ఎమ్మెల్యే ఎవరు అంటే ..చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు. చిత్తూరులో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బలిజ సామాజికవర్గానికి చెందిన తనకు వైసీపీ లో గడచిన అయిదేళ్లలో అనేక అవమానాలు ఎదురయ్యాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో కాపులకు జరుగుతున్న వివక్షను చూసి విసిగిపోయి పార్టీ నుండి బయటకు రావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి వైసీపీకి అంకితభావంతో పని చేశానని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చిత్తూరును రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపానన్నారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన తనకు జరగబోయే ఎన్నికల్లో సీఎం జగన్ చిత్తూరు టికెట్ ఇస్తానని మోసం చేశారని అన్నారు. టికెట్ ఇవ్వకపోగా రాజ్యసభ కు పంపిస్తామని చెప్పి వైసీపీ పెద్దలు మరో సారి మోసం చేశారన్నారు.

చిత్తూరులో కాపు భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినా జగన్ స్పందించలేదన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.29 కోట్లు అడిగినా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. తన సొంత నిర్మాణ సంస్థ జేఎంసీ కన్ స్ట్రక్షన్ ద్వారా వివిధ ప్రాంతాల్లో చేసిన పనులకు బిల్లులు రూ.73 కోట్లు ఆపేశారనీ, కొందరు పెద్దలు .. వారికి అనుకూలమైన వారికి మాత్రమే బిల్లులు మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. ఏపీఐసీసీ చైర్మన్ పదవి ఇస్తామని కూడా చెప్పి మోసం చేశారన్నారు. బలిజలు వైసీపీకి చేసిన అన్యాయం ఏమిటని ప్రశ్నించారు. రాయలసీమలో బలిజలకు ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. గురువారం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆరణి శ్రీనివాసులు 2009 ఎన్నికల్లో చిత్తూరు అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసి నాటి కాంగ్రెస్ అభ్యర్థి సీకే బాబు చేతిలో ఓటమి పాలైయ్యారు. ఆ తర్వాత పీఆర్పీ ని వీడి టీడీపీలో చేరి చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు. 2014 ఏప్రిల్ లో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి డీకే సత్యప్రభ చేతిలో ఓటమి పాలైయ్యారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి ఏఎస్ మనోహర్ పై 39వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దాదాపు పదేళ్ల పాటు వైసీపీలో పని చేసిన ఆయన పార్టీ వీడుతున్నట్లు ప్రకటించారు

# బీసీలకు సుమిచిత స్థానం కల్పించింది టిడిపి.

-బిసి డిక్లరేషన్ గురించి తెలియజేసిన మాజీ మంత్రివర్యులు

నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బీసీ డిక్లరేషన్ ని విడుదల చేయడం జరిగిందని అందులో పొందుపరిచిన అంశాలను మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎం డి ఫరూక్ తెలిపారు.ఈ సందర్భంగా నంద్యాల టిడిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హాయంలో బీసీలకు సుమచిత స్థానం కల్పించిందన్నారు అలాగే 2024లో టిడిపి అధికారంలోకి వస్తే 50 సంవత్సరాలు దాటి అర్హులైన బీసీలకు అందరికీ పింఛన్ అమలు చేస్తామన్నారు అలాగే నెలకు 4,000 పింఛన్ పెంచుతామన్నారు , బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు , చట్టబద్ధంగా కుల గణన నిర్వహిస్తామన్నారు , చంద్రన్న బీమా 10 లక్షలతో పునర్దిస్తామని , పెళ్లికానుకలు లక్షకు పెంచుతామన్నారు , శాశ్విత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని , విద్యా పథకాలు అన్ని పునరుద్దిస్తామన్నారు , బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్ల నిర్మాణాలు ఏడాదిలో పూర్తి చేస్తామని అలాగే మరికొన్ని బీసీ డిక్లరేషన్ పొందుపరిచిన అంశాల గురించి వారు తెలియజేశారు.

# పీవీ నగర్లో అక్రమాలకు తెర లేపుతున్న అధికార పార్టీ.

-ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
కాంగ్రెస్ పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో పీవీనగర్ సదర్శన దివంగత మాజీ ప్రధాని తెలుగువారి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు నంద్యాల ప్రాంతం నుంచి ఎన్నికై ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆయన జ్ఞాపకార్థం1994 లో పివి. నగర్ 34 ఎకరాలలో 683 ప్లాట్లగా చేసి లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులకు అవసరాల కొరకు అక్కడ పార్కు కూరగాయల మార్కెట్ ,స్కూల్స్, మందిరం ,మసీదు, చర్చి, నిర్మాణాల కొరకు ఖాళీ స్థలాలను వదిలిపెట్టడం జరిగింది ఇప్పుడున్న ప్రభుత్వం ఆ ప్రాంత వాసులకు వీటన్నిటిని డెవలప్ చేయకుండా ఆ స్థలాలను ప్లాట్లగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే ప్రభుత్వంలో ఉన్నవారు అధికారుల మీద ఒత్తిడి తీసుకొని వచ్చి ఆ ప్రాంతాలను కూడా ప్లాట్లగా తయారు చేసి వారు అనుచరులకు ఇవ్వడానికి తయారుచేస్తున్న విధానాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తోంది. పీవీ నగర్ ప్రాంతమంతా ఈ ఐదు సంవత్సరాల్లో ఏమాత్రం అభివృద్ధి చేయకుండా ఎలక్షన్లో సమీపిస్తున్న కొద్ది వారి అనుచరుల లబ్ది కొరకు అభివృద్ధి పదం పాడుతూ ఆ ప్లాట్లను వారు అనుచరులకు అప్పజెప్పే ప్రయత్నాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఆనందరావు, సీనియర్ మైనార్టీ నాయకులు హమ్మద్ హుస్సేన్, అహ్మద్ భాషా గోరె, మహబూబ్ బాషా, షేక్ సత్తార్, సాయి కృష్ణ, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసరపాడు గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ.

- ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి06:
నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం పసరపాడు గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి తన సొంత నిధులతో ట్రై సైకిళ్లను అందజేశారు. గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ భక్తవత్సల రెడ్డి మరియు వైసీపీ నాయకులు ప్రసాద్ యాదవ్ సహకారంతో డివ్యాంగులు ఎమ్మెల్యేను ట్రై సైకిల్స్ అవసరమైనదని కోరడం జరిగింది. వారు వెంటనే స్పందించి కొద్ది రోజుల్లోనే దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.